పాలన వికేంద్రీకరణతో

**సత్ఫలితాలు**

* సచివాలయ వ్యవస్థలతో గ్రామాలకే పాలన * విపక్షనేత చంద్రబాబులా మోసం చేయడం మాకు రాదు * ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నాయకుడు జగన్ * రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు * రాగోలు గ్రామ సచివాలయ భవనాల ప్రారంభం

2లో..


# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

**జాతీయ వార్త**

తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్


శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 40 | 6 శనివారం జనవరి 2024 | పేజీలు : 4 వెల: 7.00

## ప్రభుత్వ వైద్య కళాశాలలో..


# రచ్చరచ్చ





* తరచూ ఎంబీబీఎస్ విద్యార్థుల మధ్య గొడవలు * మద్యం తాగి చిందులు * భయపెట్టేందుకు క్షుద్ర పూజలు * తోటివారితో అసభ్య ప్రవర్తన * మెస్‌లో గుడ్లు, ఇతర సామగ్రి ధ్వంసం *కొరవడిన పర్యవేక్షణ

**శ్రీకాకుళం క్రైం, జనవరి 5 (వార్త):** ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్న కొందరు వ్యసనాలకు గురై చిందులు వేస్తున్నారు. మద్యం తాగి అసభ్యకరంగా ప్రవర్తిస్తూ తోటి విద్యార్థులపై కొట్లాటకు దిగుతున్నారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాల్సిన వారు పక్కదారి పడుతున్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాలలో 750 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ చేస్తున్నారు. సగానికిపైగా ఉన్న విద్యార్థులు వసతి గృహాల్లో ఉంటున్నారు. సంబంధిత అధికారుల మధ్య సమన్వయ లోపం, పర్యవేక్షణ లేకపోవడంతో తరచూ కొందరు విద్యార్థులు కొట్టుకుంటున్నారు. గతేడాది మార్చి 28న ఓ వివాదంలో జూనియర్‌పై సీనియర్లు దాడికి పాల్పడ్డారు. గతేడాది దీపావళి రోజున నాలుగో సంవత్సరం విద్యార్థులు ఘర్షణ పడి ద్విచక్ర వాహనాలకు నిప్పు పెట్టుకున్నారు. డిసెంబరు 31న కూడా కొందరు విద్యార్థులు తన్నుకున్నారు. ఇటీవల విద్యార్థినుల వసతిగృహం వద్ద క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కనిపించింది. గురువారం రాత్రి మెస్‌లో విద్యార్థుల మధ్య వివాదం చిలికిచిలికి గాలివానగా మారింది. దీంతో మెస్‌లో ఉన్న సామగ్రిని కొందరు ధ్వంసం చేశారు. ప్రాంతాల వారీగా విడిపోయి కొట్లాటలకు దిగుతున్నారు. కొందరు విద్యార్థులను భయభ్రాంతులను చేసేందుకు ఆకతాయిలు వసతి గృహం సమీపంలో క్షుద్రపూజలు కూడా చేశారు. అధ్యాపకులు హెచ్చరించినా కొందరు విద్యార్థులు పట్టించుకోవడం లేదు. రాత్రివేళ వసతి గృహాల్లో నిఘా లేకపోవడంతో మద్యం మత్తులో పలువురు జోగుతున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలం ఇటీవల జరిగిన గొడవలకు కారణమైన విద్యార్థులను పిలిపించి గట్టిగానే వార్నింగ్ ఇచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేసినట్టు తెలిసింది.





## కబళించిన

# మృత్యువు

* వెనుక నుంచి కారు ఢీ
* ఇద్దరు కార్మికులు దుర్మరణం
* ఒడిశావాసులుగా గుర్తింపు
* కన్నీరుమున్నీరైన కుటుంబీకులు





**టెక్కలి, జనవరి 5 (వార్త):** టెక్కలి జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒడిశాకు చెందిన ఇద్దరు గ్రానైట్ కార్మికులు దుర్మరణం చెందారు. పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. ఒడిశాలోని గంజాం జిల్లా జలమర- చూడానాగ్‌పూర్, పట్టపూర్ ప్రాంతాలకు చెందిన ఆర్.సంతోష్‌కుమార్ దొర(32), కైలాష్ నాయక్(28) టెక్కలి మండలం ఆంజనేయపురం సమీపంలోని గ్రానైట్ క్వారీలో పని చేస్తున్నారు. శుక్రవారం వేకువజామున కోటబొమ్మాళి మండలం శ్రీపురం వద్ద కూరగాయలు కొనుగోలు చేసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా భువనేశ్వర్ నుంచి విశాఖ వెళ్తున్న కారు వీరిని వెనుక నుంచి ఢీకొంది. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై-2 రమేష్‌బాబు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను జిల్లా ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవరును అదుపులోకి తీసుకున్నారు. కైలాష్ నాయక్ అవివాహితుడు కాగా, సంతోష్‌కుమార్ దొరకు భార్య, ఆరు రోజుల వయసున్న కుమార్తె ఉన్నారు.



# నవరత్నాలతో పేదలకు లబ్ధి

* అర్హులందరికీ పథకాల వర్తింపే దీని లక్ష్యం * జిల్లాలో 2143 మందికి రూ.3.12 కోట్లు లబ్ధి * కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ * నమూనా చెక్కు పంపిణీ

**శ్రీకాకుళం, జనవరి 5(వార్త):** అర్హత ఉన్న ఏ లబ్ధిదారు కూడా సంక్షేమపథకాలను మిస్ కాకుండా చూడాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజలకు మన ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుందని, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి పథకాన్ని వర్తింప చేయాలనే తలంపుతోనే ఈ మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను జమ చేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారికి నగదు సీఎం చేతుల మీదుగా వారి ఖాతాల్లో జమ చేసే కార్యక్రమంలో జిల్లా నుంచి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హత ఉండి వివిధ కారణాలతో నవరత్నాలు అందని 2143 మందికి రూ. 3,11,64,678 లు వారి ఖాతాల్లో జమ కానున్నాయని అన్నారు. ఈబిసి నేస్తం, అమ్మఒడి, కాపు నేస్తం, మత్స్యకార భరోసా, వాహన మిత్ర తదితర పథకాలతో వారికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. కొత్తగా మరో తొమ్మిది వేల మందికి వివిధ పెన్షన్లు మంజూరు చేశామని చెప్పారు.

కార్యక్రమంలో నరసన్నపేట శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియ విజయ, సుడా చైర్పర్సన్ కోరాడ ఆశాలత, పొందర కురాకుల, శ్రీశయన కార్పోరేషన్ ఛైర్పర్సన్లు రాజాపు హైమావతి, డి.పి.దేవ్, డిఆర్డిఎ పీడీ డి. విద్యా సాగర్, బీసీ కార్పొరేషన్ ఈడి గెడ్డమ్మ, సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి లావాదేవీలపై సమాచారమివ్వండి

* బ్యాంకు లాకర్లను తనిఖీ చేయాలి * ఏటీఎం, బ్యాంకుల వద్ద సీసీ కెమెరా తప్పనిసరి * ఎస్పీ రాధిక



**శ్రీకాకుళం క్రైం, జనవరి 5 (వార్త):** రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, చట్టవిరుద్ధమైన, పరిమితికి మించిన అనుమానాస్పద బ్యాంకు లావాదేవీలపై సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లా ఎస్పీ అధ్యక్షతన వివిధ బ్యాంకు అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మరికొద్ది నెలల్లో ఎన్ని కలు జరిగే అవకాశం ఉన్నందున బ్యాంకులలో దాచు కున్న ధనాన్ని ఉపయో గించి ఎన్నికల్లో గెల వాలనే ఉద్దేశంతో భారీ మొత్తంలో డబ్బులు జమ చేయ డంతో పాటు ఖాతాల నుంచి తరచూ విత్ డ్రా చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. భారీ మొత్తం డిపాజిట్ చేయబడినా లేదా ఉపసంహరించబడిన అలాంటి లావా దేవీల అనుమానాస్పదంగా అనిపిస్తే సంబంధిత అధికా రులకు సమాచారాన్ని అందించాలన్నారు. లాకర్లను ఎప్పటికప్పుడు అధికారాలు తనిఖీ చేయాల న్నారు. బ్యాంకు, ఎటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత కల్పించి, సిసి కెమెరాల సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షించా లన్నారు. సమావేశంలో ఏఎస్పీ జె. తిప్పేస్వామి, ఎస్బి డీఎస్పీ కె బాలరాజు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.


**Palakonda Nagar Panchayat**
e-Procurement Tender Notice
(15th FC ,General Fund)

Roc.No. 03/2024-E1, Dt.05.01.2024
www.apeprocurement.gov.in
IFB NO/Nit No :1/2023/E1-PNP/Dt.27/12/2023
to
27/2023/E1-PNP/Dt.27/12/2023

| | | |
|---|---|---|
| Bid Document Downloading Start Date | : | 06/01/2024 10:00 AM |
| Bid Document Downloading End Date | : | 12/01/2024 05:00 PM |
| Last Date & Time for Receipt of Bids | : | 12/01/2024 05:30 PM |
| Bid Opening Date | : | 12/01/2024 06:00 PM |
| Contact Details | : | Cell No.9849944722, 9032439484 palakondanp1@gmail.com, www.ape procurement.gov.in |

Sd/- **Municipal Commissioner**
Palakonda Nagar Panchayat

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఒకేషనల్ విద్యార్థులకు ఓజేటి కీలకం

**శ్రీకాకుళం, జనవరి 5 (వార్త):** వృత్తి విద్య అభ్యసిస్తోన్న విద్యార్థులకు క్షేత్రస్థాయిలో శిక్షణ (ఆన్ ద జాబ్ ట్రైనింగ్) ఎంతో ఉపయోగ పడుతుందని శ్రీకాకుళం ఇంటర్మీడియట్ విద్య జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి కోట ప్రకాశరావు అన్నారు. వృత్తి విద్య కోర్సుల అకాడమిక్ క్యాలెండర్ ప్రకా రం ప్రతిఏటా ఆన్ ద జాబ్ ట్రైనింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నరసన్నపేట అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ విద్యార్థులు శ్రీకాకుళంలో నిర్వహిస్తున్న ఒకరోజు ఓజేటీ కార్యక్రమాన్ని డీవీఈఓ పరిశీలించారు. ఆడిటర్ ఎన్.వి.నరసింహ ఆచార్యులు (రాజు) కార్యాలయంలో విద్యార్థు లను ఉద్దేశించి ప్రకాశరావు మాట్లాడారు. ఆడిటింగ్ ఆవశ్యకత ఓచర్ల పరి శీలన ఆడిటింగ్ వృత్తి మెలకువలు, అకౌంటింగ్ పుస్తకాల నిర్వహణ తదితర అంశాలపై ఆడిటర్ నరసింహాచార్యులు విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ వావిలపల్లి నారాయణస్వామి సూచనల మేరకు శ్రీకా కుళంలో విద్యార్థులకు ఓజేటీ నిర్వహించామని అధ్యాపకులు దుగ్గివలస రాం ప్రసాద్, కొర్రాయి రవి తెలిపారు.

# పాలన వికేంద్రీకరణతో సత్ఫలితాలు

* సచివాలయ వ్యవస్థలతో గ్రామాలకే పాలన * విపక్షనేత చంద్రబాబులా మోసం చేయడం మాకు రాదు * ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నాయకుడు జగన్ * రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు * రాగోలు గ్రామ సచివాలయ భవనాల ప్రారంభం



**శ్రీకాకుళం, జనవరి 5 (వార్త):** పరిపాలనకు సంబంధించిన వికేంద్రీకరణతో సత్ఫలితాలు అందు కున్నామని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం, రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన రాగోలు-1,2 నూతన సచివాలయ భవనాలను మంత్రి ధర్మాన ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ఈ రోజు పాలనను మీ గ్రామానికే తీసుకు వచ్చాం. చాలా ప్రభుత్వాలు అనుకు న్నాయి కానీ చేయలేకపోయాయి. కానీ మన ప్రభుత్వంలో ఇవన్నీ సాధ్యం అయ్యాయి. ఆ విధంగా అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత వైఎస్ జగన్‌కే చెల్లింది. గతంలో ఏదైనా ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి పని చేయించుకోవాలి అంటే ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనయ్యేవారు. కానీ ఇప్పుడు ఆ అందుకు భిన్నంగా స్థానిక సచివాలయాల ఏర్పాటుతో వ్యవస్థలతో పనిచేయించుకోవడం అన్నది సులువు అయింది. అలానే చాలా పనులకు జిల్లా స్థాయిలోనో లేదా మండల స్థాయిలోనో ఉన్న కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే మీ ఇంటి చెంతనే ఉన్న సచివాలయంలో చేయించుకోవడంతో ఆర్థిక భారం కూడా తప్పింది. నిస్సహాయులకు సచివాలయాలు ఎంతో అండగా ఉంటున్నాయి. అలానే ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేదు అని బాధ పడి వారికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆ కలను సాకారం చేసింది. అందుకు గాను ప్రభుత్వమే రైతుల దగ్గర భూమిని కొని పట్టాలు ఇచ్చాము. శ్రీకాకుళం నియోజవర్గం లో 500 కోట్లు పెట్టి 20 వేల మందికి పట్టాలు ఇచ్చాము. 75 ఏళ్లలో ఆ కుటుంబానికి ఉన్న వెలితికి ఈ ప్రభుత్వం తెర దించింది. ఆ రోజు 2014 ఎన్నికల సందర్భాన విపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను మోసం చేశారు. ఫలితంగా బ్యాంకు మెట్లు ఎక్కడానికి కూడా స్త్రీలు ప్రతి పేదవాడి హాయిగా జీవించే రోజులు తీసుకు వచ్చాం. మళ్ళీ సీఎం జగన్ అయితేనే పేదవాడు దర్జాగా జీవించే రోజులు ఉంటాయి. విపక్ష నేత చంద్రబాబు మాదిరి ఎన్నికల ముందు ఒక మాట తరువాత మరో మాట చెప్పలేదు. ఆ రోజు ఆయన (చంద్రబాబు) హామీలు అమలు చేయలేదు. కానీ జగన్ ఇందుకు విరుద్ధంగా ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నారు. హామీలను ఎన్నికైన మొదటి రోజునే అమలు చేశారు. చంద్రబాబు హయాంలో ఉద్యోగులను వేధించే వారు, కానీ ఈ రోజు ఆ పరిస్థితి లేదు. శ్యాచురేషన్ పద్ధతిలో పథకాలను అమలు చేస్తున్నాం. కొత్త వ్యవస్థను రూపకల్పన చేసేటప్పుడు అపోహలు సృష్టించే వాళ్ళు ఉంటారు. అవి అపోహలు మాత్రమే అని మీరంతా గమనించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ మూర్తి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు చిట్టి జనార్ధన రావు, ఎంపిపి అంబటి నిర్మల, ఎఎంసి చైర్మన్ ముకళ్ళ తాత బాబు, సర్పంచ్ గెదల చంగాల రావు, వైసీపీ నాయకులు చిట్టి రవి కుమార్, పొన్నాన కూర్మారావు, బగ్గు అప్పారావు, బబ్బోధి చంద్ర మౌళి, యజ్జల గురుమూర్తి, శార్వాణి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరాలపై దాడి

**సంతకవిటి/ సంతబొమ్మాళి, జనవరి 5 (వార్త):** సంతకవిటి మండలం పోనుగుటివలస పంచాయితీ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలోని పేకాట శిబిరంపై సంతకవిటి ఏఎస్ఐ వాసుదేవరావు ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8 మంది జూదరులతోపాటు రూ.65,410 పట్టుబడింది. అలాగే సంతబొమ్మాళి మండలంలోని వడ్డితాండ్ర గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టు కున్నట్టు ఎస్ఐ కిశోర్ వర్మ తెలిపారు. వారి నుంచి రూ. 3400 స్వాధీనం చేసుకున్నామన్నారు.

## 4958 రేషన్ కార్డులు మంజూరు:జేసీ

**శ్రీకాకుళం, జనవరి5 (వార్త):** జిల్లాలో కొత్తగా 4958 రేషన్ కార్డులు మంజూరయ్యాయని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో ప్రస్తుతం ఉన్న 6,70,325 కార్డుదారులకు ప్రతి నెలా బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులై ఉండి, ఆగస్టు 2023 నుంచి డిసెంబర్ 2023 మధ్య కొత్త రైస్‌కార్డు, విభజన కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికి కొత్త బియ్యం కార్డులను మంజూరు చేశా మన్నారు. వాటికీ ఈనెల నుంచే బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు.

## నిర్దేశిత మెనూను అందజేయాలి

**ఎచ్చెర్ల, జనవరి5(వార్త):** విద్యార్థులకు నిర్దేశిత మెనూను అంద జేయాలని ఐఐఐటీ డైరెక్టర్ ఆచార్య కొక్కిరాల వెంకట ధన బాలాజీ అన్నారు. రాజీవ్ గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయంలోని మెస్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. ఉదయం తయారుచేసిన అల్పాహారం పరిశీలించి విద్యార్థులతో కలిసి తిన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆహారం క్వాలిటీ విషయంలో రాజీపడకూడదన్నారు. ఆయన వెంట శ్రీకాకుళం అడ్మి నిస్ట్రేటివ్ ఆఫీసర్ రామకృష్ణ ముని, మెస్ కోఆర్డినేటర్లు, తేజకిరణ్, లక్ష్మి నారాయణ, ప్రకాశరావు ఉన్నారు.

## 'షర్మిల కాంగ్రెస్‌లోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం'



**టెక్కలి, జనవరి5 (వార్త):** కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల రావడంతో పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాల్లో ఉన్నా రని, షర్మిల రాకను తాము మన స్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. శుక్ర వారం టెక్కలి దరి నౌపడ ఆర్‌ఎస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గత కొంతకాలంగా పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో పార్టీ పున ర్నిర్మాణం జరిగి బలం పుంజు కుందని, ఉత్తరాంధ్ర ఇంచార్జ్ పి.రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లాలో మరింత పటిష్టమైందన్నారు. షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ మరింతగా ప్రజల మధ్యకు దూసుకు పోతుందన్నారు. సమా వేశంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదనరావు పాల్గొన్నారు.

### షర్మిల పార్టీలో చేరడం ఆనందంగా ఉంది

**ఆమదాలవలస:** తెలంగాణ వైయస్సార్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తమ పార్టీని జాతీయ కాంగ్రెస్‌లో విలీనం చేసి పార్టీలో చేరడం ఆనందంగా ఉందని పీసీసీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు అన్నారు. శుక్రవారం ఆమదాలవలసలో విలేకరుల మాట్లాడారు. షర్మిల రాక పార్టీ క్యాడర్లో మరింత ఉత్సాహం నింపుతుందన్నారు. గతంలో పార్టీని వీడి వెళ్లే వారందరూ తిరిగి సొంత గూటికి చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# వాలంటీర్లు.. ప్రజా సేవకులే

* వైసీపీ ప్రచారకర్తలు కాదు * రోడ్ల అభివృద్ధిపై మంత్రి ధర్మాన వ్యాఖ్యలు తగదు * మాజీ ఎమ్మెల్యేలు గుండ దంపతులు

**శ్రీకాకుళం, జనవరి5 (వార్త):** వాలంటీర్లు ప్రజా సేవకులే తప్ప వైసీపీ ప్రచార కార్యకర్తలు కాదని మాజీ ఎమ్మెల్యేలు గుండ అప్పలసూర్యనారాయణ, గుండ లక్ష్మీదేవి అన్నారు. అరసవల్లిలోని తమ స్వగృహంలో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. వాలంటరీలను వైసీపీ కార్యకర్తల్లా మంత్రి ధర్మాన ప్రసాదరావు భావిస్తున్నారన్నారు. వాలంటీర్లు స్వచ్ఛందంగా ప్రజలకు సేవలు అందించాలే తప్ప రాజకీయ పార్టీలకు కాదన్నారు. రహదారులు కేవలం ధనికులకు ఉపయోగపడతాయని ధర్మాన చెబుతుండడం బాధాకరమన్నారు. రహదారులపై అన్ని వర్గాలు ప్రయాణిస్తుంటారన్న విషయాన్ని విస్మరించినట్టు ఉన్నారన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండేటప్పుడు



శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస వెళ్లే రహదారిని ముఖ్యమైన రహదారిగా గుర్తించి శంకుస్థాపన చేసి నిధులు కూడా మంజూరు చేసిందని తెలిపారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఈ రోడ్డును విస్మరించిందన్నారు. ఈ రోడ్డుపై వెళుతున్న వారి కష్టాలను మంత్రి ధర్మానకు పట్టడం లేదన్నారు. సింగుపురంలో కట్టినటువంటి నర్సింగ్ కళాశాల హాస్టల్‌ని ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క ఇటుక కూడా వేయలేదని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు బాధపడుతున్నారన్నారు. కనీసం గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయలేకపోతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. అనంతరం కార్మిక చైతన్య బస్సు యాత్ర పోస్టర్‌ను గుండ దంపతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు గాది నారాయణ, దండుపాటి నవీన్ పాల్గొన్నారు.

## ఆదిత్యుని దర్శించుకున్న ఏపీఎన్జీవో నేతలు

**అరసవల్లి, జనవరి 5 (వార్త):** సూర్యనారాయణ స్వామిని శుక్రవారం ఏపీఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.శివారెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు. వారి వెంట ఏపీఎన్జీవో నేతలు సీహెచ్ పురుషోత్తం నాయుడు, డీవీ రమణ, సాయిరాం, మురళి, రవిశంకర్, పి.అప్పలరాజు, రమేష్, చల్లా శ్రీనివాసరావు ఉన్నారు.



# చిలకమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

* ఆదివాసీలు హక్కుల కోసం ఉద్యమించాలి * ఆదివాసీల వేదిక జాతీయ కమిటీ సభ్యురాలు జయలక్ష్మి

**మందస, జనవరి5 (వార్త):** శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, ఆదివాసీ వీరవనిత సవర చిలకమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని, అఖిల భారత ఆదివాసీ వేదిక జాతీయ కమిటీ సభ్యురాలు ఎస్.జయలక్ష్మి అన్నారు. చిలకమ్మ 28వ వర్ధంతి పురస్కరించుకొని మందస మండలంలోని కొండ లోగాంలోని చిలకమ్మ స్మారక స్థూపం వద్ద నిర్వహించిన ఆది వాసీ సభలో ఆమె ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధి కారంలోకి వచ్చినా ఆదివాసీల హక్కులకు రక్షణగా ఉన్న చట్టాలను బుట్ట దాఖలు చేసి, ఆదివాసీల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాశవికంగా వ్యవహరిస్తూ బహుళ జాతి సంస్థలకు, బడా కార్పొ రేట్ వర్గాలకి దేశ సంపదను దోచిపెడుతున్నా యన్నారు. మోదీ ప్రభుత్వం 1980 నాటి అటవీ సంరక్షణ చట్టంలోని నిబంధనలకు సవరణలను తెచ్చిందని విమర్శించారు. ఈ నూతన అటవీ సంరక్షణ చట్టం-2023 లోని నిబంధనలకు చేసిన సవరణల ద్వారా కేంద్ర ప్రభుత్వం అటవీ భూము లను, అడవిలోని విలువైన సంపదను ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు బీజేపీ ప్రభుత్వం కట్టబెడు తుందన్నారు. ఆదివాసీలను అడవి నుంచి తరిమేస్తు న్నారన్నారు. తరతరాలుగా బ్రిటిష్ కాలం నుంచి తమ రక్త తర్పణలతో ఆదివాసీలు పోరాటాలు, ఉద్యమాలను సాగించి సాధించుకున్న చట్టపర హక్కులను, రాజ్యాంగపర రక్షణలను కేంద్ర ప్రభు త్వం రద్దుచేసే కుట్రలకు దిగిందని అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ద్వారా సంక్రమించిన హక్కులు, ఆదివాసీల భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణగా ఉన్న 1/70 రెగ్యులేటింగ్ చట్టం, ఆదివాసీల గ్రామ సభలకు విస్తృత అధికారాలను కల్పించిన 'పీసా' చట్టం, పోడు భూములపై హక్కు పత్రాలను పొందే అటవీ హక్కుల చట్టం-2006 వంటి ఎన్నో ఆదివాసీ రక్షణ చట్టాలు, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ చట్టం-2023 వల్ల రద్దవుతాయని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి పోతనపల్లి కుసుమ అన్నారు. సిపిఐ (యం.యల్.) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ తొలుత ఎర్రజెండాను ఎగరవేసి ఆదివాసీ సభను ప్రారంభించారు. పెద్ద ఎత్తున సంఘ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
రాష్ట్ర, జాతీయ వార్తలు

## జగనన్న ఆరోగ్యసురక్ష పేదలకు ఆరోగ్య ప్రదాత

**రామభద్రపురం, జనవరి 5 (వార్త):** జగనన్న ఆరోగ్య సురక్ష పేద వర్గాలకు ఆరోగ్య ప్రదాత అని ఎమ్మెల్యే ఎస్వీ చినఅప్పల నాయుడు అన్నారు. శుక్రవారం రామభద్రపురం సచివాలయం-1 పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి అక్కడ వైద్య సిబ్బంది ప్రజలకు అందించే సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఆరోగ్యం హక్కుగా అందించాలనే లక్ష్యంతో గ్రామాల్లోనే ప్రత్యేక వైద్య శిబిరాలు వైసీపీ ప్రభు త్వం నిర్వహిస్తోంద న్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ, అప్పి కొండ సరస్వతి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

### పేదలకు సొంతిళ్లు కల్పనే ప్రభుత్వ లక్ష్యం

తారపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇళ్ల పట్టాలు అందజేశారు. పేద ప్రజల అభి వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే శంబంగి చినఅప్పలనాయుడు తెలిపారు.

### దోచుకున్న ఆస్తుల చట్టబద్ధత కోసమే..

# భూరక్ష తెచ్చారు

* ఈ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం
* న్యాయవాదుల పోరాటానికి మద్దతు ఇస్తాం
* జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్
* బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం



**విజయవాడ:** గుంటూరు, విజయవాడ బార్ అసోసియేషన్ల న్యాయవాదులు శుక్రవారం జనసేన కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను కలిశారు. సమగ్ర భూరక్ష చట్టంలో లోపాలపై న్యాయవాదులతో పవన్ చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టంపై ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదుల పోరాటానికి జనసేన మద్దతుగా ఉంటుందని ఈ సందర్భంగా పవన్ ప్రకటించారు. న్యాయవాదులతో సమావేశం అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. "సమగ్ర భూరక్ష చట్టం వల్ల న్యాయవాదులకు అనేక ఇబ్బందులు వస్తాయి. నా భూమిపై నీకు హక్కేంటి అనేది ఇక్కడి సమస్య. ఈ చట్టం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది. రెవెన్యూ అధికారుల సాయంతో ఆస్తులు దోచుకోవచ్చు. కోర్టు నుంచి న్యాయరక్షణ పొందవచ్చు అనే దాన్ని ఇందులో లేకుండా చేశారు. విశాఖలో దోచుకున్న ఆస్తులను చట్టబద్ధం చేసుకునేందుకే దీన్ని తీసుకొచ్చారా? ఇలాంటి వాటి ద్వారా రుషికొండను దోచుకొని నచ్చిన వారికి రాసుకోవచ్చు. సమగ్ర భూరక్ష చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. సమగ్ర భూరక్షలో.. కోర్టుల మధ్యవర్తిత్వాన్ని తీసేశారు. ఇది ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు దారి తీస్తుంది. అసలు ఆస్తి పత్రాలపై జగన్ బొమ్మ ఉండటం ఏంటి? రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల నుంచి న్యాయవాదుల వరకు ఉద్యమాలు చేసే పరిస్థితి వచ్చింది. సమగ్ర భూరక్షకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న న్యాయవాదులకు సంపూర్ణ మద్దతు ఇస్తా. సగటు మనిషికి సులువుగా అర్థమయ్యేలా ఈ అంశంపై మరింత అధ్యయనం చేస్తా. అందరికీ అర్థమయ్యేలా చెప్పేందుకు నాకు కాస్త సమయం కావాలి" అని పవన్ పేర్కొన్నారు.

### రాష్ట్రాన్ని కాపాడుకుందాం..

# రా.. కదలిరా

* వైసీపీని ఏపీ నుంచి తరిమికొట్టాలి
* రాష్ట్రం అప్పులపాలైంది
* ఏపీని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది
* ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులా
* తెలుగుజాతికి మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలి
* టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు



**ఒంగోలు:** రాక్షస ప్రభుత్వాన్ని ఇంటికి పంపితేనే తెలుగుజాతికి పూర్వ వైభవం వస్తుందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. జనసేనతో కలిసి సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టింది. 'రా.. కదలిరా..' పేరుతో శుక్రవారం ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కనిగిరిలో నిర్వహించిన సభకు చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపించి మళ్లీ మంచి రోజులు రావాలని సంకల్పం చేయాలని కొత్త ఏడాది సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలి రా! అని పిలుపునిస్తే ఒక ప్రభంజనమైంది. ఈరోజు మీ అందరి సహకారం అడుగుతున్నా. ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి రా.. కదలిరా! అని పిలుపునిస్తున్నా. నేను.. పవన్ కల్యాణ్ మాత్రమే కాదు.. రాష్ట్రాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యత అని అన్నారు. 'రా కదలి రా' కార్యక్రమాన్ని పౌరుషాల గడ్డ ప్రకాశం నుంచి ప్రారంభించాం. కనిగిరిలో అఖండ స్వాగతం పలికిన అందరికీ అభినందనలు. కనిగిరి సభ ద్వారా పిలుపునిస్తున్నా.. 'సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలి'. అభివృద్ధి - సంక్షేమమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. ఈ దేశంలో సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికిన వ్యక్తి ఎన్టీఆర్. గత ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధి కుంటుపడింది. మీకు ఇచ్చేది పది రూపాయలు అయితే.. దోచుకునేది వంద రూపాయలు. సుపరిపాలన అంటే ప్రజల ఖర్చులు తగ్గించి, వారి ఆదాయం, జీవన ప్రమాణాలు పెంచడం. కానీ, రాష్ట్రంలో ఎక్కడా సుపరిపాలన లేదు" అని విమర్శించారు. 'రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుంభకోణాలే. ఒక్క ఛాన్స్ అన్నారని జగన్ మాయలో పడ్డారు. పాదయాత్రలో అందరికీ ముద్దులు.. ఇప్పుడేమో పిడిగుద్దులు. కుటుంబ పెద్ద బాగుంటేనే ఇల్లు బాగుంటుంది. మేం ఐటీ ఆయుధం ఇస్తే.. జగన్ రూ.5వేల ఉద్యోగం ఇచ్చారు. పాలన సమర్థంగా ఉంటే కరెంట్ ఛార్జీలు పెంచే అవసరం లేదు. ఎక్కడ చూసినా పన్నుల భారం పెరిగింది. తెదేపా పాలనలో ఇసుక ఉచితంగా ఇచ్చాం. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులన్నీ ప్రజలే కట్టాలి. రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు పెడుతున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు బదిలీలు ఉంటాయని ఊహించలేదు. యర్రగొండపాలెంలోని చెత్త.. కొండపిలో బంగారం అవుతుందా? మన రాష్ట్రంలో అద్భుతమైన వనరులు ఉన్నాయి. 2029 నాటికి ఏపీ నంబర్ వన్ కావాలని ప్రణాళికలు రచించాం. నా అనుభవంతో రాష్ట్రాన్ని బాగుచేస్తా" అని చంద్రబాబు తెలిపారు.

## ట్రెజరీ స్ట్రాంగ్ రూంలో కాలం చెల్లిన సామాగ్రిని తొలగించాలి

### విశాఖ జేసీ విశ్వనాథన్



**విశాఖపట్నం, జనవరి 5 (వార్త):** జిల్లా ఖజానా కార్యాలయం స్ట్రాంగ్ రూంలో కాలం చెల్లిన సామాగ్రిని త్వరితగతిన తొలగించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబర్లో ఖజానా, అకౌంట్స్, పోలీసు, న్యాయశాఖ, పంచాయతీరాజ్ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. గత 50 సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ఉన్న సామాగ్రిని నిబంధనల మేరకు వీలైనంత త్వరగా తొలగించాలని అధికారులను జేసీ ఆదేశించారు. 1948 నుంచి ఉన్న, 3 సంవత్సరాల పైబడి ఉన్న సామాగ్రిని విత్ డ్రా చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని దానికనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యా శాఖ, ఇండస్ట్రీస్, గనుల, భూగర్భ శాఖ, ఎన్నికల విభాగం తదితర 30కి పైగా డిపార్ట్మెంట్లు తాలూకా సామాగ్రి ఖజానాలో ఉన్నట్లు జిల్లా ఖజానా అధికారి జేసీ దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులు ఖజానా అధికారులకు సహకరిస్తూ తొలగింపు ప్రక్రియను నిర్వహించాలని జేసీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఖజానా అధికారి వై. సుధాకర్ రావు, సహాయ ఖజానా అధికారి జి. నాగార్జున రావు, పోలీస్, పంచాయితీరాజ్, న్యాయ శాఖ, ఎండోమెంట్, ఎన్నికల విభాగం, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గిరి ప్రాంతాల్లో సదుపాయాలపై సర్వే

**పార్వతీపురం, జనవరి5 (వార్త):** పీఎం ధన్‌మన్ కార్యక్రమంలో భాగంగా గిరిజన ప్రాంతాలలో గదబ, సవర జాతులు నివశించే గ్రామాలలో మౌలిక సదుపాయాలపై సర్వే నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ తెలిపారు. శుక్రవారం కురుపాం మండలం గుమ్మగదబ గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధి అమలు చేస్తున్న కార్యక్రమాలు అమలు, వాటిపై అవగాహన కల్పించుటకు సర్వే చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 437 గ్రామాల్లో సర్వే పూర్తయిందన్నారు. సిబ్బందికి గిరిజనులు సహకరించాలని కోరారు.

## అభిలాషను విజయవంతం చేయాలి:కలెక్టర్

**పార్వతీపురం, జనవరి5(వార్త):** అభిలాష కార్యక్రమం విజయవంతం చేసేందుకు వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఎడ్యుకేషను అసిస్టెంట్స్ కృషిచేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయం నుంచి మండల అభివృద్ధి అధికారులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్‌తో అభిలాష, ఆందుదాం ఆంధ్ర, ఆరోగ్య సురక్ష 2, ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ, పిఎం జన్‌మాన్ సర్వే కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరు మాట్లాడుతూ అవగాహన, అవకాశం, ఆర్థిక స్తోమతలేని కారణంగా విద్యార్థులు లక్ష్యాలను సాధించలేక పోతున్నారని అటువంటి విద్యార్థులు, నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా, విద్య, ఉద్యోగాల సాధనలో వారిని ప్రోత్సహించి వారికి అవసరమైన పుస్తకాలు వారి చెంతనే అందించే లక్ష్యంతో అభిలాష కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. వాలంటీరు వారి పరిధిలో గల విద్యార్థులు, నిరుద్యోగులు వివరాలు సేకరించి అభిలాష కార్యక్రమం ద్వారా అందిస్తున్న పుస్తకాలను వినియోగించుకొనేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పుస్తకాలను పంపిణీకి రూపొందిస్తున్న యాప్ వినియోగించుకొని పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమం త్వరలోనే ప్రారంభమౌతుందన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులకు ఇకెవైసీ పూర్తిచేసి పంపిణీ చేయాలని, రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మొదటి విడతలాగా విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, డుమా ప్రాజెక్టు డైరెక్టరు రామచంద్రరావు పాల్గొన్నారు.

## పొర్లుదండాలతో కార్మికుల నిరసన



**శ్రీకాకుళం, జనవరి5 (వార్త):** మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద శనివారం వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మికులంతా పొర్లుదండాలు పెడుతూ తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి 11వరోజుకు చేరింది. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.అమ్మన్నాయుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు అరుగుల గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.బలరాం మాట్లాడుతూ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన పోరాటానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కళ్యాణ రాజు, ఆకుల.శంకర్, డి.యుగంధర్, అరుగుల శేఖర్, ఎన్.పార్వతీ, జె.మాధురి, పి.మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేంద్ర మంత్రి పురుషోత్తం జిల్లాకు రాక

* బుడగట్లపాలెంలో సాగర పరిక్రమ
* మత్స్యకారులతో ముఖాముఖి
* హాజరుకానున్న జిల్లా అధికారులు, బీజేపీ నేతలు, మంత్రి సీదిరి



**శ్రీకాకుళం, జనవరి 5 (వార్త):** కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖల మంత్రి పురుషోత్తం రూపాల శనివారం సాయంత్రం ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం గ్రామానికి రాను న్నారు. సాగర పరిక్రమ కార్యక్రమంలో పాల్గొంటు న్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించనున్నారు. మత్స్యకారులతో ముఖాముఖి ఉంటుంది. పలువురు మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేయనున్నారు. అంతకుముందు విజయనగరం జిల్లా పూస పాటిరేగ మండలం చింతపల్లి గ్రామానికి చేరుకుం టారు. సాగర పరిక్రమంలో భాగంగా అక్కడి మత్స్య కారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం మత్స్యకారులను ఉద్దేశించి అమలు చేస్తున్న పి.ఎం.మత్స్యవందన యోజన తదితర పలు పథకాల అమలు తీరును తెలుసుకుంటారు. ఆయన వెంట రాష్ట్ర మత్స్య, పాడిపరిశ్రమ శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కూడా పాల్గొంటారు. అలాగే కేంద్ర సమాచార ప్రసార సహాయ మంత్రి ఎల్.మురుగన్ విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు భోగాపురం మండలం చెరుకుపల్లిలో విక్ సిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొంటారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



# ఆగస్టు 15న 'పుష్ప 2 ది రూల్' రిలీజ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో, స్టార్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ పుష్ప 2 ది రూల్. ఈ చిత్రం రిలీజ్ డేట్ వాయిదా పడనుంది అంటూ సోషల్ మీడియాలో గాసిప్స్ వస్తూనే ఉన్నాయి. అయితే సినిమా రిలీజ్ పై మరోసారి క్లారిటీ వచ్చింది. అనుకున్న డేట్ కే (ఆగస్ట్ 15, 2024)న సినిమా రిలీజ్ కానున్నట్లు సమాచారం. రోహిత్ శెట్టి, భారీ మల్టీస్టారర్ అయిన సింగం ఎగైన్ కూడా ఆగస్ట్ 15న విడుదల కానుంది. ఈ చిత్రంలో అజయ్ దేవగన్, రణ్‌వీర్ సింగ్, అక్షయ్ కుమార్, దీపికా పదుకొనే, కరీనా కపూర్, టైగర్ ష్రాఫ్ మరియు అర్జున్ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పుష్ప 2 ది రూల్ సోలోగా విడుదల అవుతుందా? సింగం ఎగైన్ నిర్మాతలు విడుదల తేదీని మారుస్తారా? లేకపోతే అల్లు అర్జున్ చిత్రంతో క్లాష్ కి రెడీ అవుతారా అనేది తెలియాలంటే వేచి చూడాలి.

## ఫాదర్ డాటర్ సెంటిమెంట్ మూవీ
# రాఘవ రెడ్డి




నటీనటులు: శివ కంఠంనేని, రాశి, నందిత శ్వేత, అన్నపూర్ణ, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి, అజయ్, పోసాని కృష్ణమురళి, ప్రవీణ్ తదితరులు, సంగీతం: సంజీవ్ మేగోటి – సుధాకర్ మారియో, సినిమాటోగ్రఫీ హరీష్, ఎడిటింగ్: ఆవుల వెంకటేష్, నిర్మాతలు: శంకర్ రావ్, రాంబాబు యాదవ్, వెంకటేశ్వర్ రావు, దర్శకుడు : సంజీవ్ మేగోటి.

సంక్రాంతికి పెద్ద చిత్రాలు క్యూ కట్టడంతో ముందు వారమే చిన్న చిత్రాలన్నీ ఒక్కొక్కటిగా వచ్చేస్తున్నాయి. అలా జనవరి 5న విడుదలైన చిత్రం రాఘవ రెడ్డి. సీనియర్ హీరోయిన్ రాశీ చాలా రోజుల తర్వాత స్క్రీన్ మీద ఫుల్ లెంత్ రోల్ చేసిన చిత్రమిది. శివ కంఠంనేని హీరోగా సంజీవ్ మేగోటి తెరకెక్కించిన ఈ చిత్రం ఎలా ఉందో చూద్దాం..

కథ: రాఘవ రెడ్డి (శివ కంఠంనేని) ఓ కాలేజీలో ప్రొఫెసర్‌గా పని చేస్తుంటాడు. కొన్ని కష్టమైన కేసులను ఆయన తన తెలివి తేటలతో సాల్వ్ చేస్తుంటాడు. ప్రొఫెసర్ అయినా కూడా కేసులు సాల్వ్ చేస్తూ పోలీసులకు అండగా నిలుస్తుంటాడు రాఘవ రెడ్డి. అలా ఆయన పని చేసే కాలేజ్‌లోకి లక్కీ (నందితా శ్వేత) స్టూడెంట్‌గా వస్తుంది. వచ్చీ రావడంతోనే ఆటిట్యూడ్ చూపించడమే కాదు.. తన బిహేవియర్‌తో అందరికీ చిరాకు తెప్పిస్తుంది. కాలేజ్ మొత్తం భయపడే రాఘవ రెడ్డిని చూసి కూడా లక్కీ అస్సలు లెక్క చేయదు. రౌడీ బేబీలా ఉంటుంది. ఈ క్రమంలోనే రాఘవ రెడ్డికి, లక్కీకి అస్సలు పడదు. ఓ సమయంలో ఇద్దరూ కొట్టుకునే వరకు వెళ్తుంది వ్యవహారం. ఇంతలో దేవకీ (రాశీ) కనిపిస్తుంది. ఆమెని చూస్తేనే భయపడుతుంటాడు రాఘవ రెడ్డి. కాలేజ్ అంతా భయపడే రాఘవ రెడ్డి.. ఎందుకు దేవకిని చూడగానే భయపడుతుంటాడు.. పరిగెడుతుంటాడు..? సీన్ కట్ చేస్తే స్టూడెంట్ అయిన లక్కీని ఎవరు కిడ్నాప్ చేసారు..? తన బిడ్డని కాపాడాలని, మూడే రోజుల్లో తన కూతురు తన దగ్గర ఉండాలని చెప్తుంది దేవకి. అసలు రాఘవరెడ్డిని దేవకి ఎందుకు సవాల్ చేస్తుంది..? ఇద్దరి మధ్య రిలేషన్ ఏంటి..? అసలు లక్కీ ఎవరు అనేది అసలు కథ..

కథనం: ఈ రోజుల్లో పెద్ద చిత్రాల కంటే చిన్న చిత్రాల్లోనే మంచి కంటెంట్ ఉంటుంది. ముఖ్యంగా వాళ్లే కొత్తగా ఆలోచిస్తున్నారు. అయితే ప్రమోషన్ చేసుకోలేక కొన్నిసార్లు కొత్త ప్రయత్నాలు కూడా కనిపించకుండానే పోతుంటాయి. తాజాగా రాఘవ రెడ్డి అనే కూడా ఇలాంటి ప్రయత్నమే చేసారు. తండ్రీ కూతురు సెంటిమెంట్‌తోనే ఈ చిత్రం కూడా వచ్చింది. కాకపోతే రొటీన్ రెగ్యులర్‌లా కాకుండా కాస్త కొత్తగా ప్రయత్నించాడు దర్శకుడు సంజీవ్ మేగోటి. కొత్త సీసాలో కాస్త కమర్షియల్ అంశాలు జోడించి ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఫస్టాఫ్ అంతా రాఘవ రెడ్డి కారెక్టర్‌ను ఎలివేట్ చేయడానికి ప్రయారిటీ ఇచ్చాడు దర్శకుడు. కాలేజ్ ఎపిసోడ్స్, నందితా శ్వేతా, హీరో మధ్య వచ్చే సీన్స్‌తోనే ఫస్టాఫ్ అల్లుకున్నాడు. మరోవైపు హీరో కారెక్టరైజేషన్ మీద ఫోకస్ చేసాడు దర్శకుడు. ఆయన ఎంత స్ట్రిక్ట్ ప్రొఫెసర్ అని, అదే సమయంలో ఎంతటి క్లిష్టమైన కేసులను అయినా ఇట్టే ఎలా సాల్వ్ చేయగలడనేది చూపించాడు. ముఖ్యంగా హీరో కొత్త వాడే అయినా కూడా ఎలివేషన్స్ బాగానే ఇచ్చారు. ఓ వైపు హీరో పాత్ర అటు కేసులను సాల్వ్ చేయడంతో పాటు మరోవైపు కాలేజ్ ప్రొఫెసర్‌గానూ ఉండటం అనేది బాగానే చూపించారు. నందిత శ్వేత సీన్స్.. ఆమె పక్కనే ఉండే శ్రీనివాస్ రెడ్డి చేసే కామెడీ పర్లేదనిపిస్తుంది. ఇలాగే ఫస్టాఫ్ అంతా అయిపోతుంది. కీలకమైన సెకండాఫ్‌లో అసలు రాఘవ రెడ్డి ఎవరు.. రాశీతో ఆయనకేంటి సంబంధం అనేది చూపించే ప్రయత్నం చేసాడు దర్శకుడు. అక్కడి వరకు కాలేజ్, కేసులు అంటూ తిరిగిన కథ ఒక్కసారిగా ఫ్యామిలీ టర్న్ తీసుకుంటుంది. ఎమోషన్స్‌పై ఎక్కువగా ఫోకస్ చేసాడు. రాఘవరెడ్డి ఫ్లాష్ బ్యాక్‌లో భార్యతో గొడవ.. కుటుంబానికి దూరం అవ్వడం ఇవన్నీ చూపించారు. అదే సమయంలో కూతురుని చూడాలని పడే తపన, బాధ ఎమోషనల్‌గా పర్లేదు అనిపిస్తుంది. అయితే కథ బాగానే ఉన్నా.. కథనంలోనే అసలు లోపాలున్నాయి. చాలా నెమ్మదిగా సాగే స్క్రీన్ ప్లే రాఘవ రెడ్డికు మైనస్. సీరియల్‌లా నెమ్మదిగా వెళ్లడంతో స్లో అయిపోతుంది. కొత్త దర్శకుడు కాబట్టి అక్కడే అతడి అనుభవ లేమి కనిపిస్తుంది. డ్రామా కూడా అక్కడక్కడా ఓవర్ అనిపిస్తుంది. నందిత శ్వేత కిడ్నాప్ ఎపిసోడ్ సైతం అంతగా ఆకట్టుకోద్నే. అయితే చివర్లో ఎమోషనల్‌గా, సెంటిమెంట్‌తో పిండేస్తూ ముగించడం మంచి ఫీల్ ఇస్తుంది.

నటీనటులు: రాఘవ రెడ్డి పాత్రలో శివ కంఠంనేని బాగా నటించాడు. కొత్త నటుడు అనే ఫీలింగ్ ఎక్కడా కలగలేదు. ముఖ్యంగా ఎలివేషన్ సీన్స్‌లో చాలా బాగా నటించాడు. తన పాత్ర కోసం బాగానే కష్టపడ్డాడు. ఫ్లాష్ బ్యాక్ సీన్స్ కూడా బాగానే నటించాడు. ఎమోషనల్ సీన్లు, సెంటిమెంట్ సీన్లలో మెప్పించాడు. ఇక చాలా రోజుల తర్వాత సీనియర్ నటి రాశీ స్క్రీన్ మీద కనిపించింది. ఆమె సహజమైన నటన కు ప్లస్. లక్కీ పాత్రలో నందిత శ్వేత ఓకే. మిగిలిన వాళ్లంతా బాగానే ఉన్నారు.. పరిధి మేర నటించారు.

టెక్నికల్ టీం: ఈ చిత్రానికి సంజీవ్ మేగోటి దర్శకత్వంతో పాటు సంగీతం కూడా అందించాడు. ఆయనతో పాటు సుధాకర్ మారియో మ్యూజిక్ ఇచ్చాడు. అది జస్ట్ ఓకే అనిపిస్తుంది. ఇక ఫోటోగ్రఫీ వర్క్ బాగానే ఉంది. ఎడిటింగ్ నెమ్మదిగా ఉంది. దర్శకుడి ఛాయిస్ కాబట్టి నో కామెంట్స్. దర్శకుడు సంజీవ్ మేగోటి కథ బాగానే రాసుకున్నాడు కానీ కథనం దగ్గర తడబడ్డాడు. ఎక్స్‌పీరియన్స్ ఉన్న దర్శకుడు అయితే ఇదే కథను మరింత మెరుగ్గా తీసేవాడు అనిపిస్తుంది.



## ఆ చిరునవ్వుకే
# దాసోహం

బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్లలో జాన్వీ కపూర్ ఒకరు. బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూ తనకంటూ స్పెషల్ ఫాలోయింగ్ సంపాదించుకుంది జాన్వీ. ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంలో నటిస్తుంది. కొద్ది రోజులుగా ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తెలుగులో జాన్వీ చేస్తోన్న ఫస్ట్ మూవీ ఇదే. ఇదిలా ఉంటే.. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది జాన్వీ. బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్లలో జాన్వీ కపూర్ ఒకరు. బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూ తనకంటూ స్పెషల్ ఫాలోయింగ్ సంపాదించుకుంది జాన్వీ. గోల్డ్ అండ్ క్రీమ్ కలర్ పట్టుచీరలో సంప్రదాయపద్ధతిలో స్వామివారి దర్శనం చేసుకుంది హీరో యిన్ జాన్వీ. ప్రస్తుతం ఆమెకు సంబంధించిన ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.



# గుంటూరు కారం ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా

సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న నయా మూవీ గుంటూరు కారం. త్రివిక్రమ్ శ్రీనివాస్ మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మహేష్ బాబు మాస్ మసాలా అవతార్‌లో నటిస్తున్న ఈ సినిమా కోసం అభిమానులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా గుంటూరు కారం ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా పడింది. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు మేకర్స్. గుంటూరు కారం మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ జనవరి 6న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించనున్నాం అని అనౌన్స్ చేశారు. కానీ ఇప్పుడు సెక్యూరిటీ కారణాల వల్ల ప్రీరిలీజ్ ఈవెంట్‌ను వాయిదా వేశారు. త్వరలోనే కొత్త డేట్ ను అప్డేట్ చేస్తామని తెలిపారు మేకర్స్. అతడు, ఖలేజా తర్వాత మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న చిత్రమిది. ఈ చిత్రంలో మహేష్ బాబుకు జోడీగా శ్రీలీల, మీనాక్షి చౌదరి నటిస్తున్నారు. యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతోన్న ఈ చిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు.




## ఫిబ్రవరి 9
# ఈగిల్

మాస్ మహారాజ రవితేజ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ ఈగిల్. ఈ చిత్రం జనవరి నెలలో సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్లలో రిలీజ్ కావాల్సివుంది. తాజాగా మేకర్స్ సినిమాకి సంబంధిం చిన కొత్త రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయ డం జరిగింది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 9, 2024న రిలీజ్ చేయనున్నారు. అయితే తెలుగుతో పాటుగా, హిందీ భాషలో కూడా సినిమాను అదే రోజున రిలీజ్ చేయనున్నారు మేకర్స్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, వివేక్ కుచిబొట్ల సంయుక్తంగా నిర్మిం చిన ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వ రన్, కావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

# జూన్ 21 నుంచి టీ20 ప్రపంచకప్

క్రీడలు

క్రికెట్ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తోన్న టీ20 ప్రపంచకప్ 2024 షెడ్యూల్ వచ్చేసింది. జూన్ 1 నుంచి సిరీస్ ప్రారంభమవుతుందని శుక్రవారం ఐసీసీ అధికారిక ప్రకటన చేసింది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య అమెరికాతో కెనడా ఢీ కొట్టనుంది. 'గ్రూప్ ఏ'లో ఉన్న భారత్-పాక్ జట్లు న్యూయార్క్ వేదికగా జూన్ 9న తలపడనున్నాయి. యూఎస్ఏ, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తోన్న ఈ పొట్టికప్పు సిరీస్‌లో మొత్తం 20 జట్లు తలపడుతున్నాయి. అమెరికాలో 3, వెస్టిండీస్‌లో 6 వేదికల్లో మొత్తం 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ జూన్ 29న జరగనుంది.

